## 478 విజ్ఞాని విసుగు

రా –శుద్ధకాంభోజి (చాయ : విజయంబు) తా–జంపె

విసుకదే ప్రాణంబు – విజ్ఞాని కిలను – పొసగు వైరాగ్యంబు – పుట్టదే – తలను = అసదు గానట్టి క – ష్టానుభవమే గాని – యసదృశానంద ఫల – మొసగుఁ నది యేది ॥విసుకదే॥

1. ముసు పేది యుండెనో – వెనుక నదియే యుండు – మునుపు వెనుకకు మధ్య – మున నున్న దదియే = నొనరంగఁ గ్రొత్తయై – యుత్పన్నమగు నట్టి – ఘనకార్య మొక్కటియుఁ – గానంగరాదు ॥విసుకదే॥

2. ధరణి మీఁదికి దిగం – బరుఁబగుచు నేతించు – మరణ మప్పుడు దిగం – బరుఁడగుచుఁ బోవున్ = నరుఁడు పుట్టినఁడు – సరెకెద్దియును తేఁడు – మరణమగు నాఁడొక్క – సరకుగొనిపోఁడు ॥విసుకదే॥

3. ఒక తరము పోవు మరియొక తరము జనుదెంచు – సకల వంశము లిట్లు – సమసిపోవుచుండు = నిఁక వారి పేర్పెంపు – లెచ్చోట నేమాయె – నొకండైన చెప్పుటకు నుర్విలో లేఁడు ॥విసుకదే॥

4. ఏటివంకలు దీర్చ – నెవ్వాని కలవి ము – న్నీటి మూఁకుడు సేయ – నేర్పరి యెవండు = మోటైన మనసు వం– పులు దీర్చు గురు వెవఁడు కోటి ధనమిచ్చినను – కుంభినిని లేఁడు ॥విసుకదే॥

5. ధరణిలో నరరూపు – దాల్చి పాపుల కొఱకు – మరణమై లేచు స – ద్గురు డైన యేసు = చరణాబ్జముల సేవ – సారమిది యొక్కటే – పరమ ఫలమిడు సుఖ – ప్రాప్తి యొనరించున్ ॥విసుకదే॥

– పురుషోత్తము చౌదరి

## 479 క్రైస్తవ యాత్రికుఁడు

రా –తోడి (చాయ : వారు భాగ్యవంతు) తా–ఆది

ఇందులేదు నిలుచు పట్టణం – క్రీస్తు యాత్రికులకు – నిందు లేదు నిలుచు పట్టణం ॥బిందు॥

1. పాదుకొన్న లౌకికునకు – బహుళదుఃఖ మిది మఱి సొం – పై దగు మేల్ చోటు వెదకు – భక్తుఁడ వెత నొంద కెప్పు ॥డిందు॥



2. మాకు నిల్లి దైన దుఃఖ– మౌకదా వచ్చు పురము – దాకొనంగ వెదకె దము – ధైర్య మిచ్చు నిదియె మాకు ॥ఇందు॥

3. మనము యాత్ర వారి వలెనే – ఘనత విశ్రమంబులేక – కినుక నీలోక మునను – గ్రింది వన్ని వదలు దాము ॥ఇందు॥

4. మిగుల యాత్ర పరులవిశ్ర –మించు సౌఖ్య వాసమా –ఖగము వలెనే టెక్కలున్న – నెగిరి నిన్నుఁ జేరుకొందు ॥ఇందు॥

5. సద్దు నాయాత్మ నణంగ –వద్దు తగిన వేళగామి – యొద్ది కతని తలఁపు జేతుఁ నొసఁగు విశ్రమం బతండె ॥ఇందు॥

–జె. ఈ. షార్కీ

## 480 లోకము క్రీస్తుకు సాటిరాదు

రా –మారువ తా–ఆది

లోకము వారెల్ల – లోకువఁ జూచిన – [1]లోపము నీకేమిటి = ప్రాకట ముగఁ గ్రీస్తు – పతిత పావన మూర్తి – నీకోసమై ముక్తి – [2]నిలయము గట్టంగ ॥లోకము॥

1. [3]దరిలేని [4]దురిత[5]దు – స్తర [6]పారావారము – దాటించు వారెవ్వరు – భీకరమైన – నరకాగ్ని బెట్టు [7]బం – ధుర దేవకోపాగ్ని – మరలించు వారెవ్వరు – చంచల బుద్ధి = స్థిరపరచి [8]పరమార్థ – మెఱిఁగించి చిరముక్తి – గురి దెల్పు వారెవ్వరు – ఈ ధరలోన = నరరూపుఁ దాల్చి నీ – కొఱకై జీవన మిచ్చు – [9]కరుణాబ్ధి క్రీస్తుఁడు – వరదుఁడై యుండంగ ॥లోకము॥

2. మాటి మాటికిఁ బాప – మార్గమునఁ జనుచుండ – మది ద్రిప్పు వారెవ్వరు – సైతానుని – తాటించి మరి వాని –[10]కేటించి యభయ హ– స్తము నిచ్చు వారెవ్వరు – మృత్యువు ముల్లు = మీటించి సుఖమాత్మ –నాటించి తన [11]యోర్మి – చాటించు వారెవ్వరు – యెరుషలేము = బైట కల్వరిమెట్ట– పై మేను బలియిడిన – [12]మేటి క్రీస్తుని నామా – మృతము నీకుండంగ ॥లోకము॥

---

[1]కొదువ. [2]ఇల్లు. [3]గట్టులేని. [4]పాపపు. [6]దాటశక్యముగాని. [7]సముద్రము. [7]విశేషమైన. [8]వాస్తవము. [9]దయాసముద్రుడైన [10]వేరుపరచి. [11]ఓర్పు. [12]శ్రేష్ఠమైన.